వైఎస్ఆర్
కడప-అన్నమయ్య వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
గురువారం 18 జూన్ 2026

రైతులు సబ్సిడీ వేరుశనగవిత్తన కాయలను సద్వినియోగం చేసుకోండి

మండల టిడిపి అధ్యక్షుడు సురేందర్ రెడ్డి

రామాపురం, జూన్ 16, ప్రభాతవార్త:

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోవాలని రామాపురం మండల టిడిపి అధ్యక్షులు సురేందర్ రెడ్డి అన్నారు.2026 సంవత్సరానికి రైతులకు అవసరమయ్యే వేరుశనగ విత్తన కాయలు హసనాపురం రైతుసేవా కేంద్రాలలో మంగళవారం టిడిపి మండల శాఖ అధ్యక్షులు గాలివీటి సురేందర్ రెడ్డి. మండల వ్యవసాయ అధికారిని నాగమణితో కలిసి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం సంబంధించి మండలానికి 770 క్వింటాళ్ళ నారాయణి రకం వేరుశనగ విత్తనాలు మంజూరు అయినట్టు తెలిపారు. వేరుశనగ విత్తన కాయలు 40 సబ్సిడీ తో 30 రూ ల నారాయణి రకం రూ 1890 రూపాయలు రైతులకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు . విత్తన కాయలు అవసరమయ్యే రైతులు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, మొబైల్ తీసుకొని రైతుసేవా సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు నాగ సుబ్బారెడ్డి టిడిపి నాయకులు సహదేవరెడ్డి. గంగిరెడ్డి. ఆ గ్రామం పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మ. జుతిథి నవీన్ మహిళలు రైతులు పాల్గొన్నారు.

పూలంగల్ సర్కిల్‌లో విస్తృత వాహన తనిఖీలు

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు
వాహన పత్రాలు, లైసెన్సులు తప్పనిసరి : ట్రాఫిక్ సీఐ ప్రసాద్‌రావు

పులివెందుల,జూన్ 17, ప్రభాత వార్త :

వాహనచోదకులు మద్యం తాగి వాహనాలు నడపరాదు అని తమ వాహనాలకు సంబంధిత అన్ని పత్రాలు, నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా కలిగి ఉండాలని ట్రాఫిక్ సీఐ జి. ప్రసాద్‌రావు సూచించారు. జిల్లా ఎస్పీ సచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు డీఎస్పీ మురళి నాయక్ సూచనలతో గురువారం సాయంత్రం పట్టణంలోని పూలంగల్ సర్కిల్ వద్ద నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా సీఐ ప్రసాద్‌రావు మాట్లా డుతూ, ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టి ఫికెట్, బీమా తదితర రికార్డులను వెంట ఉంచుకోవాలని తెలిపారు. మధ్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడింగ్‌తో వాహనాలు నడపరాదని హెచ్చరించారు.వాహనదారులందరూ ట్రాఫిక్ నియమాలను పాటించి పోలీ సులకు సహకరించాలని ఆయన కోరారు.

ఉపాధి హామీ పనుల్లో అక్రమాల ఆరోపణలు

మీకు ఇంత.. మాకు ఇంత" అంటూ కూలీల నుంచి వసూళ్లు చేస్తున్నారంటూ ఫిర్యాదులు

ఫేస్ అటెండెన్స్‌లోనూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు

అంతా తానై వ్యవహరిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్

విచారణ చేపట్టాలని ప్రజల డిమాండ్

ఉపాధి హామీ పనుల జరుగుతున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

పులివెందుల,జూన్ 17, ప్రభాత వార్త :

పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తొండూరు మండల పరిధిలో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. కూలీల కష్టార్జితంలోనూ కొందరు సిబ్బంది వాటాలు అడుగుతున్నారని పలువురు ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా ఎండలో శ్రమించి సంపాదించే కూలీ డబ్బుల్లో నుంచి కూడా కొంత మొత్తం ఇవ్వాల్సి వస్తోందని, పని దినాలు నమోదు చేయడం, మస్టర్లు విడుదల చేయడం, వేతనాలు ఖాతాల్లో జమ చేయించడం వంటి ప్రక్రియల్లో ఇబ్బందులు ఎదురవుతున్నా యని వారు ఆరోపిస్తున్నారు.

.రూ.150 చొప్పున వసూళ్ల ఆరోపణలు..

మరికొన్ని గ్రామాల్లో పని చేయకుండానే హాజరు నమోదు చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫేస్ అటెండెన్స్, వీడియో రికార్డింగ్ విధానాలను సైతం పక్కదారి పట్టించేలా కొందరు సిబ్బంది ప్రయత్నిస్తున్నారని, ఇందుకోసం ప్రతి కూలీ నుంచి రూ.150 చొప్పున ఒప్పందాలు చేసుకుంటు న్నారన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బంది వ్యవహార శైలిపై కూడా కూలీలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమాలను ప్రశ్నించే సిబ్బందిపై ఒత్తిళ్లు, బెదిరింపులు వస్తున్నాయని ఆరోపణలు ఉన్నాయి.

ఏళ్ల తరబడి ఒకేచోట సిబ్బంది?..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత కాలం పూర్తయిన తర్వాత సిబ్బంది బదిలీలు జరగాల్సి ఉన్నప్పటికీ, కొందరు ఉద్యోగులు ఏళ్ల తరబడి ఒకే చోట కొనసాగుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. దీని వల్ల స్థానికంగా ప్రభావం పెరిగి అవకతవకలకు అవకాశం ఏర్పడు తోందని ప్రజలు అంటున్నారు.

అంతా తానై వ్యవహరిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ ?..

మండల పరిధిలో ఉపాధి హామీకి సంబంధించిన ప్రతి వ్యవహారాన్ని కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ప్రదీప్ అనే వ్యక్తే పర్యవేక్షి స్తున్నాడని పలువురు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. పని చేసిన కూలీల మస్టర్ల నమోదు నుంచి పథకానికి సంబంధించిన వివిధ ప్రక్రియల వరకు కంప్యూటర్ ఆపరేటర్ పాత్ర కీలకంగా మారిందని, మస్టర్లు నమోదు కావాలంటే మామూళ్లు ఇవ్వాల్సిందేనన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో పై స్థాయి అధికారులకు కూడా వాటాలు వెళ్తున్నాయని, అందుకే ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోవడం లేదని కొందరు లబ్ధిదారులు వాపోతున్నారు.

ఎంపీడీవో వాహనంపై కూడా ఆరోపణలు..

ఎంపీడీవో కార్యాలయానికి అద్దెకు పెట్టిన కారు కూడా కంప్యూటర్ ఆపరేటర్ ప్రదీప్‌కు చెందినదేనన్న ఆరోపణలు చర్చనీయాం శంగా మారాయి.

బినామీ పేరుతో వాహనం పెట్టి ప్రతి నెల సుమారు రూ.35 వేల వరకు బిల్లులు పొందుతున్న ట్లు సమాచారం అని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పరిణామాలతో మండలంలో ఉపాధి హామీ పథకం నిర్వహణపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు స్పందించి విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

విచారణ జరిపించాలని డిమాండ్..

ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగం కాకుండా జిల్లా అధికారులు ప్రత్యేక బృందంతో విచారణ చేపట్టాలని ప్రజా సంఘాలు, స్థానికులు కోరుతున్నారు. అక్రమాలకు పాల్పడినట్లు తేలితే బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పథకాన్ని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

వివరణకు స్పందించనీ అధికార యంత్రాంగం..

ఉపాధి హామీల జరుగుతున్న అక్రమాలపై వివరణ కోసం పై అధికారులను సంప్రదించగా ఏపీవో ను అడిగితే ఎంపీడీవోను వివరణ అడగండి అని చెప్పడం ఎంపీడీవోను వివరణ కోసం ప్రయత్నించగా తాను సెలవు పై ఉన్నాను పుట్టపర్తి లో ఉన్నాను బిజీగా ఉన్నాను అంటూ సమాధానం దాటవేసే ప్రయత్నాలు అధికారులు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, కలెక్టర్ నిశాంత్‌కుమార్‌లు

మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 20న మదనపల్లెలో పర్యటించనున్న సందర్భంగా బుధవారం పర్యటన ఏర్పాట్లను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, జిల్లా ఎస్పి ధీరజ్ కనుబురి, జేసి శివనారాయణవర్మ, సిఎంఓ కార్యాలయ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటించే వెంకటమ్మ, కదిరమ్మ చెరువుల ప్రాంతాలతో పాటు ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం మంజూరైన లబ్దిదారుల ఇండ్లను, నెహ్రూమున్సిపల్ స్కూల్ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని, బెంగుళూరు రోడ్డు నందు పార్కింగ్ ప్రాంతంతో పాటు, జలధార కార్యక్రమాలను వీరు పరిశీలించారు. అనంతరం కార్యక్రమాల నిర్వహణ పట్ల అధికారులతో కలసి సమీక్షించారు. సభావేధిక, ప్రజాధర్బార్, ఇతర కార్యక్రమాల ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ కార్యాలయ అధికారి ప్రహ్లాద, సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్‌అండ్‌బి ఈఈ అరవిందాదేవి, ట్రాన్స్‌కో డిఈ గంగాధర్, పీడిలు వెంకటరత్నం, పంచాయతీ రాజ్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, తహశీల్దార్ మాధవి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణాచారి, శంకర్‌నాయుడు, టిడిపి నాయకులు పఠాన్‌ఖాదర్‌ఖాన్, నవీన్‌చౌదరి, బాలుస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, జేసిబి వేణు, సురేంద్రరెడ్డి, షంషీర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై అవగాహన కల్పించిన బిజెపి నేతలు

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 17 ప్రభాత వార్త :

స్థానిక శివాలయం సెంటర్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వెంకట్ మరియు మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు..ఈ సందర్భంగా ప్రాథమిక అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు ఆయుష్మాన్ భారత్ - ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన పథకం గురించి ప్రజలకు వివరించారు. కార్డు ద్వారా లభించే ఉచిత వైద్య సేవలు, అర్హతలు, దరఖాస్తు విధానం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే ప్రధానమంత్రి స్వనిధి పథకం గురించి వివరించారు. వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు తక్కువ వడ్డీతో రుణాలు పొందే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని తెలిపారు. ఇంకా ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ విద్యుత్ యోజన పథకం గురించి వివరిస్తూ, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు ద్వారా విద్యుత్ ఖర్చులు తగ్గించుకోవచ్చని, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ ప్రయోజనా లను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్రరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఎం. కుమారి, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కంబగిరి, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు జయని, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పరమేశ్వరరావు, పట్టణ ఉపాధ్యక్షురాలు రెడ్డి ప్రసన్న, కార్యదర్శి హరికృష్ణ, నాయకులు వేమ నారాయణ యాదవ్, జూటూరు పద్మనాభయ్య, అఖిల తదితరులు పాల్గొన్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రమాదంలో గాయపడిన మహిళను పరామర్శించిన డీసీసీ బ్యాంక్ చైర్మన్

బద్వేల్ అర్బన్ , జూన్ 17, ప్రభాతవార్త

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి కడపలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బద్వేల్ పట్టణం 19వ వార్డు విద్యానగర్‌కు చెందిన పల్లె రేణుకను ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బుధవారం పరామర్శించారు. కడపలోని జగదీష్ న్యూరోకేర్ ఆసుపత్రికి వెళ్లిన ఆయన రేణుక ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. రేణుక త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు.

అన్ని రంగాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి..!..

జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత..
జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం

కడప, జూన్ 17, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి సాధనతో పాటు.. జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో, సమిష్టిగా పాటుపడాలని జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర వెనుకబడిన తరగతులు,బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి,జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారసులుగా ఉన్న అధికారులు.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా తుడిచి పెట్టే లక్ష్యంతో.. అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు.అందుకు అనుగుణంగా. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యసాధన కు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమ పథకాలను సంతృప్తి స్థాయిలో ప్రజలకు అందిస్తూనే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తోందని..జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా స్థాయి లో సక్రమంగా,విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అన్నారు.ప్రభుత్వంలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్ నుంచి అధికారులు, ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అందరూ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై... అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలి.ప్రజా ప్రతినిధులు,అధికారులు ఇరువురూ సమన్వయంతో పనిచేసి పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అందించాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎస్.ఐ.ఆర్. కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా స్వీకరించి వారి వివరాలను నమోదు చేయాలన్నారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాల సాధనలో భాగంగా జిల్లాలో అమలు చేస్తున్న 10 సూత్రాల పురోగతిని, వైఎస్సార్ కడప జిల్లాలో ప్రాధాన్యతా రంగాల వారీగా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన పురోగతి, భవిష్యత్ లక్ష్యాలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితకు క్షుణ్ణంగా వివరించారు.

రెండేళ్ల కూటమి విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

వైకాపా కుట్రపూరిత ప్రచారాన్ని తిప్పి కొట్టాలి : టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు, పాల్గొన్న పార్టీ నాయకులు

రాజంపేట, జూన్ 16 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాధించిన విజయాలను, చేపట్టిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పార్టీ శ్రేణులకు సూచించారు. అంతేకాకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుట్రపూర్తంగా చేస్తున్న విషప్రచారాన్ని తిప్పి కొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు.బుధవారం స్థానిక నవీన్ చంద్ర కళ్యాణమండపంలో పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబుతో కలిసి జగన్ మోహన్ రాజు నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం పరుగులు పెడుతున్నాయని,ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త ప్రణాళికలతో ముందుకెళ్తున్నారని తెలియజేశారు.గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా యువతను మోసం చేసిందని విమర్శించారు. అంతర్గత విభేదాలను పక్కనపెట్టి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని చమర్తి హెచ్చరించారు. నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు పార్టీ మాట్లాడుతూ అనుమతి లేకుండా ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని, అలా నిర్వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు అంతకుముందు మండల, క్లస్టర్,గ్రామ/బూత్ స్థాయిలో పార్టీ పటిష్టత,బలోపేతంపై సమీక్షా సమావేశంలో దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు పార్టీ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కమిటీ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తీర్పును జీర్ణించుకోలేకే టిడిపి పై రాచమల్లు ఆరోపణలు

టిడిపి మాజీ ఇంచార్జ్ డాక్టర్ జి. వీర ప్రవీణ్ కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 17 ప్రభాతవార్త

గత రెండేళ్ల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజా తీర్పు ను నిర్మించుకోలేక టిడిపి పై మాజీ ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ మాజీ ఇన్‌చార్జ్ జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటీడీపీ కార్యకర్తలకు ఓటర్ల జాబితాలతో ఎలాంటి సంబంధం లేదని, వారు కేవలం సోషల్ మీడియా ప్రచార బాధ్యతలు మాత్రమే నిర్వహిస్తారని స్పష్టం చేశారు. మహర్షి స్కూల్, డీఏడబ్ల్యూ కళాశాల, ఎస్ఎస్ మాల్ వంటి అంశాలపై నిజంగా అనుమానాలు ఉంటే సీబీఐ విచారణ కోరాలని రాచమల్లుకు సవాల్ విసిరారు. జగన్ ప్రభుత్వం, చంద్రబాబు ప్రభుత్వం, అవినీతి ఆరోపణలు సహా ఏ అంశంపైనైనా బహిరంగ చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. రాజకీయ ఉనికి కోసం టీడీపీపై విమర్శలు చేయడం మానుకుని ప్రజా సమస్యలపై మాట్లాడాలని రాచమల్లుకు సూచించారు. ఓటమిని జీర్ణించుకోలేకనే ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారని జీవీ ప్రవీణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.



ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సౌత్ జోన్ అండర్ 16 బాలుర మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్

వాల్మీకిపురం, జూన్ 17 ప్రభాతవార్త: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ అండర్16 బాలుర మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా రెండో రౌండ్ మ్యాచ్‌లు గురువారం (జూన్ 18) నుంచి వాల్మీకిపురంలోని సిడిసిఏ- జీవీ ఎస్సిఎస్ క్రికెట్ గ్రౌండ్స్‌లో ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ హెడ్ కోచ్ సునీల్ కుమార్ మాట్లాడుతూ, యువ క్రికెటర్ల ప్రతిభను వెలికితీయడానికి ఈ టోర్నమెంట్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ప్రతిభావంతులైన అండర్16 క్రికెటర్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, మ్యాచ్‌లు అత్యంత పోటీతత్వ వాతావరణంలో సాగనున్నాయని పేర్కొన్నారు. గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే మ్యాచ్‌లలో గ్రౌండ్‌ఏ లో నెల్లూరు జిల్లా జట్టు, కడప జిల్లా జట్టు తలపడనున్నాయి. అదే సమయంలో గ్రౌండ్‌బి లో చిత్తూరు జిల్లా జట్టు , కర్నూలు జిల్లా జట్టు మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నమెంట్ ద్వారా యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే అవకాశం లభించడంతో పాటు, భవిష్యత్తులో రాష్ట్ర , జాతీయ స్థాయి జట్లకు ఎంపికయ్యే అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. క్రీడాభిమానులు, తల్లిదండ్రులు స్థానిక క్రికెట్ ప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరై యువ ఆటగాళ్లను ప్రోత్సహించాలని సునీల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం

నగదునందిస్తున్న పూర్వపు విద్యార్థులు

చౌడేపల్లి, జూన్ 17 ప్రభాతవార్త తమతోపాటు విద్యనభ్యసించి అకాల మరణం చెందిన మిత్రుడి కుటుంబానికి సహచరులు ఆర్థికసాయమందించారు. స్థానిక ఉన్నతపాఠశాలలో 2001-02 విద్యాసంవత్సరంలో చదువుకొన్న చిన్న కొండామర్రి శ్రీనివాసులు ఆకస్మికంగా మృతి చెందాడు. దీంతో మిత్రులందరూ కలసి రూ. 26వేలను మృతుడి తండ్రి కందించారు. అంతే కాకుండా తమ ప్రాణ మిత్రుడు శ్రీనివాసులు మరణం జీర్ణించుకోలేక పోతున్నామనీ, అతని కుటుంబానికి అండగా వుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 2001-02 పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళను బంధువులకు అప్పగించిన పోలీసులు

లక్కిరెడ్డిపల్లి, జూన్ 17, ప్రభాతవార్త : గాండ్లపెంట మండలం చెరువు ముందర తండా కు చెందిన నాయక్ భార్య సావిత్రమ్మ ఐదు రోజుల క్రితం మతిస్థిమితం లేక ఇంటి నుంచి వెళ్లిపోయిందని దీంతో బంధువులు అంత లెక్కల తారాడిన ఆచూకీ తరగలేదని దీంతో బుధవారం లక్కిరెడ్డిపల్లిలో ఆమె తిరుగుతుండగా లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజు నాయక్ ఎస్సై గోల్కొండ శోభ అనుమానాస్పదంగా ఆమెను అదుపులో తీసుకొని వివరాలు సేకరించారు ఈ మేరకు తమది చెరువు ముందర తండా తన భర్త పేరు తెలపడం వెంటనే పోలీసులు గాండ్లపెంట మండలం పోలీస్ స్టేషన్‌కి ఫోన్ చేసి ఆ మహిళను తమ బంధువులకు అప్పజెప్పారు దీంతో ఆమె బంధువులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపి సావిత్రమును ఇంటికి తీసుకెళ్లారు

జిల్లాకు 36వేల క్వింటాళ్ళ వేరుశెనగ విత్తనకాయలు

ఇన్‌చార్జ్ ఏడి నవీన్‌కుమార్‌రెడ్డి

మదనపల్లె, జూన్ 17, ప్రభాతవార్త : అన్నమయ్య జిల్లాలోని 25మండలాల ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 36,460 వేల క్వింటాళ్ళ వేరుశెనగ విత్తనకాయలు వచ్చినట్లు మదనపల్లె ఇన్‌చార్జ్ ఏడి నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేరుశెనగను సాగు చేసేందుకు ప్రభుత్వం వేరుశెనగ విత్తనాలను మండలాల వారీగా మంజూరు చేసిందన్నారు. మంజూరైన విత్తనాలను రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించి తీసుకోవాల్సిందిగా కోరారు. కే-6 వేరుశనగ రకం 13,780 క్వింటాళ్ళు, నారాయణరకం 13,280 క్వింటాళ్ళు, టిసిజిఎస్ రకం 9,400క్వింటాళ్ళు చొప్పున మంజూరు అయ్యాయన్నారు. రైతులు వ్యవసాయ భూమిని దుక్కులు చేసి సకాలంలో వేరుశెనగ విత్తనాలను విత్తాల్సిందిగా ఆయన కోరారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న వ్యవసాయ పరికరాలను కూడా రైతులు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు. ఈ ఏడాదిలో ఖరీఫ్ సీజన్‌లో రైతులు సకాలంలో వ్యవసాయం చేసేందుకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

ముఖ్యమంత్రి మదనపల్లెకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, జూన్ 17, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో మదనపల్లె నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని వైకాపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ ప్రశ్నించారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సమయంలో ప్రజల ఆశలను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండేళ్ళు అవుతున్నా హామీలను ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. ప్రధానంగా స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు, టమోటా రైతులకు మేలు చేసే విధంగా ఆధునిక కోల్డు స్టోరేజ్‌లు, ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపన, హంద్రీ-నీవా ద్వారా సాగు, తాగునీటి సమస్యకు శాశ్విత పరిష్కారం,పరిశ్రమలు ఏర్పాటు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మౌలిక వసతుల అభివృద్ధి, మదనపల్లె-రామసముద్రం, మదనపల్లె-నిమ్మనపల్లె రహదారుల అంశంపై ప్రజలకు హామీ ఇచ్చారని తెలిపారు. అధికారంలోకి వచ్చి రెండేళ్ళు అవుతున్నా హామీలపై ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఏద్దెవా చేశారు. ప్రధానంగా రైతులు, నిరుద్యోగ యువత, సాధారణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొన్నప్పటికి ప్రభుత్వం వారి ఆంక్షలను నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మెన్ మనూజారెడ్డి, మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్. రెడ్డి, నాయకులు గుండ్లూరు రఫి, ఈశ్వర్‌నాయక్, శ్రీనివాసులు, బయ్యారెడ్డి, మధు, శారదారెడ్డి, నాగమణి, అనీల్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చకుండా పర్యటనలు ఎందుకు

సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు

మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త అన్నమయ్య జిల్లా మదనపల్లె ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మదనపల్లె పర్యటనకు విచ్చేస్తుండడం పట్ల సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మండిపడ్డారు. బుధవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మదనపల్లెకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చడంలో విఫలం చెందారన్నారు. మదనపల్లెలో విద్యా, వైద్యం నీరుగారిందని, ప్రభుత్వ మెడికల్ కళాశాలను పిపిపి విధానంలో తీసుకువస్తామని నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. బిటి కళాశాల అధ్వాన స్థితిలో ఉందన్నారు. హంద్రీ-నీవా కాలువ ద్వారా జలాలను కుప్పంకు తరలిస్తున్నారే తప్పా ఇక్కడి చెరువులకు నీరు ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమంత్రి మదనపల్లెకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన తరువాతే మదనపల్లె పర్యటనకు విచ్చేయాలన్నారు. ఉపాధి లేక ఈ ప్రాంత ప్రజలు బెంగుళూరుకు వలస వెళ్లారన్నారు. మదనపల్లెలో ఐటి హబ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి అవకాశాలకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ఈసమావేశంలో నాయకులు సుధీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సేవా టిక్కెట్ల రగడపై అసిస్టెంట్ కమీషనర్ విచారణ

సమస్య కొలిక్కిరాని వైనం

రికార్డులను తనిఖీ చేస్తున్న దేవాదాయశాఖాధికారులు

చౌడేపల్లి, జూన్ 17 ప్రభాతవార్త స్థానిక శ్రీ అభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో నెలకొని వున్న సేవా టిక్కెట్ల రగడ విషయంలో దేవాదాయశాఖ అధికారులు విచారణ చేపట్టారు. గతేడాది నుంచి ఆలయంలో దేవాదాయశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు సేవా టిక్కెట్లను ప్రవేశపెట్టారు. అయితే అర్చకులు అందుకు విరుద్ధంగా భక్తుల నుంచి నేరుగా తమ ఖాతాల్లోకి జమ చేసుకొంటున్నారని అధికారులు ఆరోపించారు. కాగా తమకు నిఖర ఆదాయం సమకూరే విధంగా చేసి టిక్కెట్లను విక్రయించుకోవాలని అర్చకులు కోరుతున్నారు. ఈక్రమంలో ఇటీవల అర్చకులు ఈ విషయం పై హైకోర్టు నందు రిట్ పిటీషన్ దాఖలు చేసినట్లుగా అధికారులు వెల్లడించారు. ఈనేపథ్యంలో అన్నమయ్య జిల్లా ఎసీ విశ్వనాథ్ ఆలయంలో విచారణ చేపట్టారు. కోర్టు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాను విచారణకు వచ్చాననీ, సేవా టిక్కెట్ల రూపంలో నగదును అర్చకులు తమ సొంత ఖాతాల్లోకి జమ చేసుకొంటున్నట్లుగా తేలిందని ఆయన అన్నారు. ఇకపై అలా కాకుండా టిక్కెట్లను అర్చకులే విక్రయించి నగదును దేవాదాయశాఖ ఖాతాలోకి జమ చేస్తే దాన్ని మరలా వారి జీత భత్యాలకు, స్వామివారి కైంకర్యాలకు కమీషనర్ ఆదేశాలతో నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన అర్చకులకు తెలియజేసారు. అలా కాకుండా తమకున్న 70ఎకరాల భూమిని ఇప్పిస్తే సేవా టిక్కెట్లను విక్రయించుకొనేందుకు అభ్యంతరం లేదని అర్చకులు అధికారులకు తెలియజేసారు. విషయాలన్నింటినీ రాతమూలకంగా ఇస్తే ఉన్నతాధికారులకు నివేదిస్తామి ఎసీ విశ్వనాథ్ వారితో అన్నారు. ఏదిఏమైనప్పటికీ సేవా టిక్కెట్ల విషయం ఒక్క కొలిక్కి రాకుండా అధికారులు వెనుతిరిగారు. అనంతరం పట్టణంలో గల ఎండోమెంట్ స్థలాల దురాక్రమణపై పరిశీలించారు. గోసలకురపల్లి కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం శిథిలావస్థకు చేరుకొందనీ, కోట్లాది మాన్యం భూములున్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి జరగలేదని స్థానికులు ఎసీ దృష్టికి తీసుకెళ్ళారు. పరిశీలించి ఆలయ నిర్మాణాన్ని చేపట్టేలా చర్యలు తీసుకొంటామన్నారు. దేవాదాయశాఖ మదనపల్లి ఇన్‌స్పెక్టర్ శశికుమార్, గ్రూప్‌టెంపుల్స్ ఇఒ రమణ, సిబ్బంది, అర్చకులు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై అధికారులు చొరవ చూపాలి

మండల సమావేశంలో ఏంపిపి సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి: జూన్ 17 ప్రభాత వార్త ప్రజల సమస్యలపై అధికారులు ఎప్పటికప్పుడు చొరవ చూపాలని మండల సమావేశం లో ఏంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని స్థానిక ఎంపిడివో సభాభవనంలో ఏర్పాటు చేసిన మండల సమావేశములో సమస్యల పై చర్చించారు. రెండేళ్లు అవుతున్నా మామిడి రైతులు చెల్లించిన ఇన్సూరెన్స్ యిప్పటి వరకు రైతులకు అందడం లేదని సభ్యులు ఉద్యాన శాఖ అధికారిని కీ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో పాత పనులకే పనులు చేస్తున్నారని ఫోటోలు మాత్రం రెండు పర్యాయాలు తీసుకుంటూ ప్రభుత్వ ధనాన్ని నిర్వీర్యం చేస్తున్నారని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. వివిజిరామ్‌జి పథకం ద్వారా ప్రతి జాబ్ కార్డుకీ 125 రోజులు పనులు కల్పించే విధంగా ప్రణాళికలు జూలై నుండి మొదలవుతాయన్నారు. ఈ ఏడాది 300 ఎకరాల వరకు ఉద్యాన సాగుకు అవకాశం కల్పించిందని ఏపీవో తెలిపారు. ఎల్ నీనో ప్రభావం ఏడాది అధికంగా ఉండడంతో రైతులు వరి సాగుపై ఆచితూచి అన్నారు. బోర్లలో సమృద్ధిగా నీరు ఉంటే మాత్రమే వరిపై మక్కువ చూపాలని వ్యవసాయ అధికారి రాజకుమారి తెలిపారు. 19 వందల క్వింటాళ్లు నారాయణి వేరుశనగ విత్తనకాయలు రెండు రోజుల్లో అందుబాటులో వస్తాయని తెలిపారు. ప్రజాప్రతినిధుల పై అలసత్వం వీడాలని సభ్యులు అధికారులను కోరారు. వరి, వేరుశనగ విత్తనాలు కాకుండా ప్రత్యామ్నాయ పంటలసాగు విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని సభ్యులు కోరారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా గ్రామాలలో ముందస్తు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని దేవలంపల్లి పిహెచ్ సి వైద్యాధికారిణి నజియా మెహతాబ్ కు సభ్యులు కోరారు. తల్లికి వందనం లో కొంతమంది పిల్లలకు నగదు జమ కావకపోవడంపై ఎంఈఓ చక్రె నాయక్ చొరవ చూపి ఉపాధ్యాయులకు సూచించాలని సభ్యులు తెలిపారు. దప్పేపల్లి గ్రామం చిన్నాగిరెడ్డిగారిపల్లెలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు లేక 12 మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లకుండా గ్రామంలోనే ఉంటున్నారు అనే విషయం సభ్యులు ఎంఈఓ చక్ర నాయక్ కు తెలిపారు. ఈ విషయం జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఉపాధ్యాయులను ఏర్పాటు చేసేలా చొరవ చూపుతామన్నారు. విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలో అదనంగా మరో ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేయాలని ఎంఈఓ కి తెలిపారు. వేసవి దృష్ట్యా గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా చేసేలా చూడాలని సభ్యులు ఆర్డబ్ల్యూఎస్ ఎ. ఈ కిషోర్ కు సూచించారు. గ్రామాలలో ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గొర్రెలు,పశువుల కు వ్యాధులు రాకుండా టీకాలు వేసి మందులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రెడ్డెయ్య, ఎంపిటిసి సభ్యులు దస్తగిరి, లక్ష్మీనారాయణ, కోదాడ శ్రీలత, లోమడ రామసుబ్బమ్మ, ఉదయగిరి ఎల్లమ్మ, మోటుపల్లె రాద, సుబ్బారాయుడు,జగన్ మోహన్ రెడ్డి, జాకీర్, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీటీసీ సభ్యులకు జీతాలు లేకుండా కాలయాపన చేయడంపై కమిషనరుకు తీర్మానం చేసి పంపండి..

నాలుగేళ్లుగా మండలంలోని ఎంపీటీసీ సభ్యులకు జీతాలు లేకుండా అధికారులు కాలయాపన చేయడంపై ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో పర్యాయాలు అధికారులకు తెలియజేసిన పట్టిపట్టనట్లు వ్యవహరించడం పై అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. ఈ విషయంపై మండల తీర్మానాన్ని సిద్ధం చేసి కమిషనర్ కు పంపించే ఏర్పాటు చేయాలని సూచించారు.

మండల అభివృద్ధికి కలసికట్టుగా పని చేద్దాం

ఎంపీడీవో ఉషారాణి

తంబళ్లపల్లె జూన్ 17 ప్రభాతవార్త ః తంబళ్లపల్లె మండల అభివృద్ధికి అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు, అధికార పార్టీల నాయకుల సమన్వయంతో కలిసికట్టుగా పని చేద్దామని ఎంపీడీవో ఉషారాణి పిలుపునిచ్చారు. బుధవారం ఆమె ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టి అధికారులతో సమీక్ష జరిపి మండలంలోని సమస్యలను క్షేత్రస్థాయిలో పర్యటించి గుర్తించి అక్కడికక్కడే పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని విధి నిర్వహణలో ప్రజలకు జవాబుదారీగా నిలవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల చెంతకు చేర్చి అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుద్ధం, తాగునీరు, వైద్యం, ఉపాధి హామీ, మౌలిక సదుపాయాలు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్షలో డిప్యూటీ ఎంపీడీవోలు ఎం.వి.ప్రసాద్, మారుతీకుమార్, ఏవో థామస్ రాజా, ఏపీవో అంజనప్ప, ఏపిఎం గంగాధర్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కళ్యాణ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వైఎస్ఆర్సిపి మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్

రామసముద్రం, జూన్ 17, ప్రభాతవార్త రామసముద్రం మండలం మినికి గ్రామంలో శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహోత్సవాలు భాగంగా బుధవారం నిర్వహించిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఉట్లోత్సవానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు మదనపల్లి నియోజకవర్గ వై యస్ఆర్సిపి సమన్వయకర్త నిసార్ అహ్మద్ గ్రామ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు శ్రీధర్ బట్టర్ వేద మంత్రాలతో ఆశీర్వాదాములతో దీవించారు, నిసార్ అహ్మద్ మాట్లా దుతూ శ్రీకళ్యాణవెంకటేశ్వర స్వామివారి దయతో వర్షాలు బాగా కురిసి సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని కోరుకుంటున్నానని అలాగే చింపర పల్లె గ్రామ వైసీపీ కార్యకర్తలు ఆహ్వానం మేరకు గ్రామానికి వెళ్లి అమ్మ వారిని దర్శించుకున్నారు కార్యక్రమంలో నిసార్ అహ్మద్, వి ఎస్ రెడ్డి,మినికి సుబ్బారెడ్డి, టి. నాగరాజ, గొల్లపల్లె నాగరాజ గ్రామ వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో కలకలం సృష్టించిన నాగుపాము

తంబళ్లపల్లె జూన్ 17 ప్రభాతవార్త ః తంబళ్లపల్లె మండల కేంద్రంలో బుధవారం ఓ ఇంటిలో నాగుపాము ప్రవేశించి కలకలం సృష్టించింది. ఉదయం క్రాస్ రోడ్ మల్లికార్జున వీధిలోని రమణమ్మ ఇంటిలోకి ఓ నాగుపాము ప్రవేశించింది. ఇంటిలో బుసలు కొడుతున్న శబ్దం విన్న ఇంటిలోని వ్యక్తులు పాము కనుగొని పరుగులు పెట్టారు. అనంతరం పామును బయటకు తరమడానికి శతవిధాల ప్రయత్నాలు చేసిన ఫలించకపోవడంతో విధిలేని పరిస్థితిలో పామును చంపేశారు.

ఎంపీడీవో ఉషారాణికి టిడిపి నాయకుల ఘన సన్మానం

తంబళ్లపల్లె జూన్ 17 ప్రభాతవార్త ః తంబళ్లపల్లె ఎంపీడీవోగా ఉషారాణి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆమెను మండల టిడిపి మహిళ నాయకురాలు సిద్ధమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, రైతు నాయకుడు వెంకట్ రెడ్డి, తెలుగు యువత నరసింహులు, స్కూల్ కమిటీ చైర్మన్ వీరాంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాబ్ జాన్, సోమశేఖర్, రామాంజులు, రెడ్డప్ప నాయుడులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మండల అభివృద్ధికి సహకరించాలని కోరగా అందరి సహకారంతో తంబళ్లపల్లెను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామన్నారు.

అర్బన్ సీఐగా వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరణ

పీలేరు, జూన్ 17 ప్రభాతవార్త: పీలేరు అర్బన్ సీఐగా జి. వెంకటేశ్వర్లు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ సీఐగా పని చేస్తున్న యుగంధర్ తెలంగాణా రాష్ట్రం ఇంటిలిజెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అనంతపురంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు బదిలీపై పీలేరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.

ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఎదగనున్న బిజెపి

బిజెపిలో సభ్యత్వం తీసుకొన్న పదికోట్ల మంది .. బిజెపిలో ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు
మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మాదవ్‌లు

మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త : ప్రపంచంలోనే భారతీయ జనతాపార్టీ అతిపెద్ద పార్టీగా ఎదగనున్నదని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌లు తెలిపారు. బుధవారం అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో ఓ ప్రైవేటు పంక్షన్‌హాలులో జిల్లా బిజెపి అధ్యక్షునిగా పులి నరేంద్రకుమార్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ ముఖ్యమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో భారతీయ జనతాపార్టీలో పదికోట్ల మంది ప్రజలు సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ఇది కేవలం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ సభ్యత్వాన్ని తీసుకొన్నట్లు తెలిపారు. 12సంవత్సరాలుగా ప్రధానిగా నరేంద్రమోడీ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రతి బిజెపి కార్యకర్తకు గుర్తింపు ఉందంటే ఒక బిజెపిలోనే సాధ్యం అన్నారు. చిన్నస్థాయి కార్యకర్త జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే, ఎంపి, మంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రులు అవుతారన్నారంటే బిజెపిలోనే సాధ్యమని గుర్తు చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రతి ఒక్కరికి సంక్షేమం, అభివృద్ధి అందుతున్నట్లు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షునిగా నియమితులైన పులి రెడ్డి నరేంద్రకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం అవుతుందని ఆయనను ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు సాయిలోకేష్, సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రమేష్‌నాయుడు, సన్నారెడ్డి, పోతుగుంట రమేష్‌నాయుడు, నారదరెడ్డి, జబ్బల శ్రీనివాసులు, గుత్తాహరిక్రిష్ణ, చిట్టిబాబు, బండి ఆనంద్, భగవాన్, జనసేనపార్టీ రాందాస్‌చౌదరి, టిడిపి రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, బాబురెడ్డి, దయ్యాల మల్‌రెడ్డి, బిజెపి వెంకటేష్ పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోటకట్ల హైస్కూల్‌కు బస్సు సౌకర్యం.. అడ్మిషన్లు ప్రారంభం

సంబేపల్లి జూన్ 17 ప్రభాతవార్త : సంబేపల్లి మండలంలోని మోటకట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజా తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయచోటి నుంచి పాఠశాలకు విద్యార్థులు సులభంగా చేరుకునేందుకు సౌకర్యం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించారనీ అన్నారు ప్రతిరోజూ ఉదయం 7:30 గంటలకు రాయచోటి బస్టాండ్ నుంచి బయలుదేరే బస్సు పాఠశాలకు చేరుకోగా, సాయంత్రం 4 గంటలకు తిరిగి రాయచోటికి వస్తుంది. విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి. పాఠశాలలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన అందిస్తున్నారని అన్నారు ఉత్తమ విద్యా ఫలితాలతో పాటు వివిలీలీ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చప్పిడి పద్మజ తెలిపారు.

డిఎంపిడిఓ గఫూర్‌ను సన్మానించిన కూటమి నాయకులు

చౌడేపల్లి, జూన్ 17, ప్రభాతవార్త : నిత్యం సమాజ సేవ, ప్రజారోగ్యం కోసం పరితపించే అధికారిని కూటమి పార్టీ నాయకులు సన్మానించారు. మండలంలో డిఎంపిడిఓగా పనిచేస్తున్న ఎస్.ఏ. గఫూర్ కుర్చీ విడచి పల్లెకు వెళుతుంటారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పారిశుద్ధ్య చర్యలకు ప్రాధాన్యత ఇవ్వడం, వారికి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటివి చేపడుతున్నారు. ఇటీవల పెద్దయల్లకుంట్లలో మంచినీటి సమస్య వచ్చినప్పుడు తన దైనశైలిలో గ్రామ దాహార్తిని తీర్చాడు. దీంతో జనసేన మండల నాయకుడు గందోడి చరణ్‌రాయల్, సింగిల్ విండో ఛేర్మన్ హరిరాయల్, కార్తీక్‌మురళి, తదితరులు మండల పరిపాలనా భవనంలో డిఎంపిడిఓ గఫూర్‌ను ఘనంగా సత్కరించారు. డిఎంపిడిఓ మస్తాన్, కార్యదర్శి లోకేష్‌లు పాల్గొన్నారు.

19న జరుగు ధర్నా జయప్రదం చేయండి

మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్

పీలేరు జూన్ 17 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ నెల జూన్ 19న నల్ల జెండాలతో మదనపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మాలమహానాడు ఆధ్వర్యంలో జరుగు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పీలేరు మండలం బాలంవారిపల్లి పంచా యతీ నాలెవాండ్లపల్లి నందు మాలమహానాడు మండల ప్రచార కార్యదర్శి అర్పింటి రెడ్డెప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తుమ్మల ధరణ్ కుమార్ మాట్లా డుతూ సుప్రీంకోర్టు తీర్పుల పేరుతో రిజర్వేషన్లను నిర్వీర్యం చేసే కుట్ర జరుగు తోందని ఎస్సీ వర్గీకరణ వల్ల దళిత ఐక్యతకు భంగం వాటిల్లుతుందని, క్రీమిలేయర్ అమలు ద్వారా ఎస్సీ,ఎస్టీ,లకు రాజ్యాంగం కల్పించిన హక్కులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశాలపై పునరాలోచించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు, మాల మేధావులు, మాల విద్యార్థి సంఘాల ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప్పు ఆనంద్,మంచూరి క్రిష్ణయ్య, సిద్దయ్య, చిన్నక్క, రుక్మిణి, అలివేలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ విధానం రైతులకు ఎంతో లాభదాయకం

లక్కిరెడ్డిపల్లి,జూన్ 17, ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయంలో పిఎండిఎస్ విధానం రైతులకు ఎంతో లాభదాయకమని డిపిఎం వెంకట మోహన్ పేర్కొన్నారు. బుధవారం దండోల పల్లెలో ప్రకృతి వ్యవసాయంతో సాగుచేసిన వేరుశనగ పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పీఎండిఎస్ విధానం ద్వారా ముందస్తు వర్షాలకు పంట సాగు చేస్తే మంచి దిగుబడులు వస్తాయని దీంతో అధిక మొలక శాతం పెరుగుతుందన్నారు నేలలో తేమను ఎక్కువ కాలం నిల్వ ఉంచి పంట ఎదుగుదలకు అనుకూలంగా ఉంటుందన్నారు. వర్షాధార ప్రాంతాలలో ఈ విధానం రైతులకు ఎంతో ప్రయోజకరంగా ఉంటుందన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై మగ్గుచూపాలన్నారు విత్తనము విచ్చేటప్పుడు విత్తనాలను శుద్ధి చేసి విత్తాలన్నారు. అనంతరం మల్లేష్ తయారు చేసిన విత్తన గుళికలను వారు పరిశీలించారు. వాటి తయారీ విధానం ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు రసాయనిక రహిత ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని రైతులు ప్రకృతి వ్యవసాయంతోనే పంటలు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ యశోద రీజియన్ కన్సల్టెంట్ చంద్రశేఖర్ ఎఫ్ ఎంపీ వెంకటరమణ ప్రకృతి వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధంపై ప్రజలు ఐవిఆర్‌లో ఒకటి నొక్కేలా పనిచేయండి

తంబళ్లపల్లె జూన్ 17 ప్రభాతవార్త మారుమూల గ్రామాలలో పంచా యతీ పారిశుధ్య కార్మికులు పారిశు ద్ధంపై దృష్టి సారించి ప్రజలు ఐవీఆర్ లో ఒకటి నొక్కేలా పనిచేయాలని డిప్యూటీ ఎంపీడీవో ఎంపీ ప్రసాద్ సూ చించారు. బుధవారం ఆయన రేణుమాకులపల్లిలో పారిశుధ్య నిర్వహణపై గ్రీన్ అంబాసిడర్ల పనితీరు ను అభినందిస్తూ ఉదయాన్నే గ్రామాల్లో తడి, పొడి చెత్త సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించి ఎరువు తయారు చేయాలని సూచించారు. పారిశుధ్యంతో పాటు తాగునీరు, వీధిలైట్లు, మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలని కార్యదర్శి నాయక్‌ను ఆదేశించారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కురబలకోట, జూన్ 17 ప్రభాతవార్త. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి నాయకులు శెట్టి సీతారాం బాబు , ఒట్టి కొండ రెడ్డి శేఖర్, మాజీ ఎంపీపీ తిమ్మరాయుడు జంగా ఎల్లారెడ్డి లు అన్నారు. బుధవారం కురబలకోట మండలం లోని రైతు సేవ కేంద్రాల వద్ద ఖరీఫ్ సీజన్లో వేరుశనగ సాగు చేసి రైతులకు రాయితీపై విత్తనపు వేరుశనక్కాయలు పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రైతులకు ఏటా ఖరీఫ్ రబి సీజన్లో రైతు భరోసా, పంటల బీమా, పంటలకు గిట్టుబాటు ధరలు, కల్పించి ఆదుకోవడం జరుగుతోందన్నారు. సీజన్లో రైతులుకు అవసరమా ఎరువులు, విత్తనాలు, సరఫరా చేస్తుంది అని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ మాట్లాడుతూ రైతులు వేరుశన కాయలను సద్వినియోగం చేసుకుని అధిక దిగిబడులను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో వినూత టిడిపి నాయకులు రాజంపేట బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్ ఎంపీటీసీ సురేంద్ర , క్లస్టర్ ఇంచార్జ్ రమణ వైజీ రమణ , దాదం వారి పల్లి మాజీ సర్పంచ్ డిఆర్ వె వెంకటరమణారెడ్డి, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

ఇద్దరు అంతరాష్ట్ర చైన్ స్నాచింగ్ నిందితులు అరెస్ట్

11 తులాల బంగారు, కేటీఎం బైక్ స్వాధీనం... రాజంపేట ఏఎస్పీ రామ్నాథ్ హెగ్డే

సిద్ధవటం జూన్ 17 ప్రభాతవార్త

ఇద్దరు అంతరాష్ట్ర చైన్ స్నాచింగ్ నిందితులు అరెస్ట్ చేసి 11 తులాల బంగారు స్వాధీనం చేసుకున్నట్లు రాజంపేట ఏఎస్పీ రామ్నాథ్ హెగ్డే తెలిపారు. సిద్ధవటం పోలీస్ స్టేషన్లో బుధవారం రాజంపేట ఏఎస్పీ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాకరాపేట వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీలో అనుమానాస్పదంగా ఉన్న ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. దీంతో వారు తప్పించుకునేందుకు ప్రయత్నించగా వారిని ఎస్సై హారిక, హెడ్ కానిస్టేబుల్ అంజీ నాయక్, హోం గార్డు ప్రదీప్ కుమార్ లు వెంబడించి వారిని అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో వారు ప్రతిఘటించారన్నారు. ఈ మేరకు హెడ్ కానిస్టేబుల్, హోం గార్డు లకు స్వల్ప గాయాలయ్యాయన్నారు. వీరిని అదుపులోకి విచారించగా సిద్ధవటం క్రైం నెంబర్ 53/2025, ఒంటిమిట్ట క్రైం నెంబర్ 65/2025, 136/2025, చిత్తూరు జిల్లా బంగారుపాలెం క్రైం నెంబర్ 66/2026, తిరుపతి జిల్లా భాకరపేట క్రైం నెంబర్ 10/2026, తమిళనాడు రాష్ట్రంలోని మహాలింగాపురంలో క్రైం నెంబర్ 86/2026, తమిళనాడు రాష్ట్రంలోని కరూర్ పోలీస్ స్టేషన్ లలో క్రైం నెంబర్ 289/2026 కేసులతో పాటుగా గతంలో 15 కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు అంగీకరించారన్నారు. నిందితులు వారి వద్ద నుంచి 11తులాల బంగారు, కేటీఎం ద్విచక్ర వాహనం, 2 వేలు నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు ప్రధానంగా వృద్ధ మహిళలు, ఒంటరిగా ప్రయాణించే మహిళను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాలు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. అద్దెకు తీసుకున్న మోటర్ సైకిళ్లను ఉపయోగించడం, నకిలీ నెంబర్ ప్లేట్లు అమర్చడం, హెల్మెట్లు, మాస్కులు ధరించి పోలీసులను తప్పు దోవ పట్టించేందుకు ప్రయత్నించినట్లు తెలిసిందన్నారు. తమిళనాడు రాష్ట్రం తిరుచిరాపల్లికి చెందిన వెంకటేష్ బాలమురుగన్, తమిళనాడు రాష్ట్రం రామనాథ పురం జిల్లా కు చెందిన ముత్తుపాండి ముత్తు రామలింగం అనే నిందితులను కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు, కడప సీసీఎస్ సీఐ హాజీ వలి, సిద్దవటం ఎస్సై హారిక, ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు, సిద్దవటం ఏఎస్ఐ సుబ్బరామ చంద్ర, సిద్దవటం, ఒంటిమిట్ట, సీసీఎస్ పోలీసులు పాల్గొన్నారు.

రైతులకు లక్షలోపు రుణమాఫీ ప్రకటించాలి

సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ డిమాండ్

బద్వేలు, జూన్ 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు లక్ష రూపాయల లోపు సహకార రుణాలను మాఫీ చేయాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం బద్వేల్ పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో రైతులకు అండగా నిలుస్తామని, రైతాంగ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఒకవైపు రైతు ప్రభుత్వమని చెప్పుకుంటూనే మరోవైపు ప్రాజెక్టుల పనులు వాయిదా వేస్తూ రైతాంగాన్ని నిరాశపరుస్తోందన్నారు. ప్రభుత్వం రైతుల సమస్యలను గుర్తించి లక్షలోపు సహకార రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే స్మార్ట్ మీటర్ల వ్యవస్థను పూర్తిగా ఉపసంహరించుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీటి సరఫరా అందించాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రైతాంగంతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చంద్రశేఖర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, నియోజకవర్గ కమిటీ సభ్యులు విజయరావు, నారాయణ, డి.కోడూరు మండల కార్యదర్శి మార్కు, రమణ, పట్టణ సమితి సభ్యులు ఈశ్వర్, నరసింహ, రమణ, తిరువెంగళ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

కలసపాడు, జూన్ 17 ప్రభాతవార్త:

ఎంపీపీ పాఠశాల లింగారెడ్డి పల్లెలో బాల జోజి ఆధ్వర్యంలో బుధవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎస్. మస్తాన్ వలి పాల్గొన్నారు. 2025, 26 సంవత్సరంలో తక్కువ మంది విద్యార్థులు పాఠశాలలో ఉండడం వలన పాఠశాలను తాత్కాలికముగా మూసి వేయడం జరిగింది. 2026, 2027వ సంవత్సరంలో మా గ్రామంలో పాఠశాలను తిరిగి ప్రారంభించాలని మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తామని ఎంఈఓకి తల్లిదండ్రులు ఈ సమావేశంలో అడగడం జరిగింది. కడప డిఈఓతో కలిసి త్వరలో పాఠశాలను తెరిపించడానికి ప్రయత్నం చేస్తామని వివరించారు. మీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలనుచేర్పించాలని ఇక్కడ నాణ్యమైన విద్యను అందిస్తారని ప్రభుత్వ బడులను కాపాడుకుందామని ఆయన ఈ సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో ఏ. నారాయణరెడ్డి, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించండి

భా.జ.పా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

వేంపల్లి జూన్ 17 ప్రభాతవార్త

ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను నియంత్రించాలని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు మండల విద్యాశాఖ అధికారి వెంకట్రామిరెడ్డిని కలసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లిలో ఉన్న ప్రైవేటు పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులను వసూలు చేయడం దారుణమని,ఏ పాఠశాలలో చదివే విద్యార్థి అదే పాఠశాలలో స్కూల్ డ్రెస్సు, పుస్తకాలు కొనాలని విద్యార్థుల మీద ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఏ పాఠశాలలో ఏ తరగతికి ఎంత ఫీజు వసూలు చేస్తున్నారు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, బీజేపీ నాయకులు మునగల చంద్ర,సురేష్ రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

సౌమ్యనాథ స్వామి హుండీకి రూ.5.93 లక్షలు

నందలూరు, జూన్ 17 ప్రభాతవార్త:

జిల్లాలో ప్రసిద్ధి చెందిన చారిత్రాత్మక శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ హుండీ లెక్కింపులో రూ.5,93,130 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో గత 30 రోజులుగా భక్తులు సమర్పించిన నగదు కానుకలను లెక్కించారు. ఈ సందర్భంగా మొత్తం రూ.5,93,130 ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. హుండీ ద్వారా వచ్చిన మొత్తాన్ని ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, విజిలెన్స్ అధికారి ఏసుదాస్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి ఎంపీ సాయం

నందలూరు, జూన్ 17 ప్రభాతవార్త :



మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కిడ్నీ బాధితురాలు రేగల లక్ష్మికి రాజ్యసభ సభ్యుడు మేడా రఘునాథరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. రెండు కిడ్నీలు దెబ్బతినడంతో చికిత్స కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆమె కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎంపీ స్పందించి రూ.30 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. పెన్షన్ వచ్చేంత వరకు ప్రతి నెల రూ.5 వేల చొప్పున తన సొంత నిధుల నుంచి ఆర్థిక సహాయం అందజేస్తానని ప్రకటించారు. అదేవిధంగా ఇటీవల బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బోనాసి వంశి వైద్య ఖర్చుల కోసం రూ.1 లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల కన్వీనర్ సిద్ధవరం గోపిరెడ్డి, గుండు మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ పేదలు, బాధితులకు అండగా నిలుస్తూ విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎంపీ మేడా రఘునాథరెడ్డి విశేష సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు.

నూతన గ్రామపంచాయితి ఏర్పాటుకు వినతి

సుండుపల్లె, జూన్ 17,ప్రభాతవార్త :

సుండుపల్లి మేజర్ గ్రామ పంచాయితీ పరిదిలోని అగ్రహారం, యేటిగడ్డరాచపల్లె, చెన్నంశెట్టిపల్లె, పెద్ద బలిజపల్లె గుట్ట కాదా బలిజపల్లె, మల్లక్కగారిపల్లె, సాంసేనిగడ్డ హరిజనవాడ, గిరిజన వాడలు, రవీంద్ర నగర్, యల్లారెడ్డిగారిపల్లె, ఈ గ్రామాలన్నింటిలో సుమారు 2500 నుండి 3000 మంది ఓటర్లు ఉన్నారని,పెద్ద బలిజపల్లె కేంద్రముగా ఒక నూతన గ్రామ పంచాయితీగా ఏర్పాటు చేయవలసినదిగా మిక్కిలి వినమ్రతతో ఆయా గ్రామాల ప్రజలందరి తరపున విన్నవించుకుంటున్నట్లు జనసేన నేత రామ శ్రీనివాస్ తెలిపారు.ఈ వినతి పత్రం ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్ !! గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రికి విన్న వించు కొన్నట్లు గతంలో ప్రభుత్వం 27.02.2020న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, టి. సుందుపల్లి గ్రామ పంచాయతీ నుండి కొన్ని గ్రామాలను విడదీసి ఈడిగపల్లి కొత్త పంచాయతీని ఏర్పాటు చేశారు. దీని వల్ల పెద్దబలిజపల్లి వంటి సుమారు 10 గ్రామాల ప్రజలు ఈడిగపల్లికి వెళ్లడానికి దూరం పెరిగిందని (సుమారు 8 కి.మీ.), ఇది తమకు అసౌకర్యంగా ఉందని పేర్కొన్నారు. భౌగోళిక పరిస్థితులు మరియు జనాభా ప్రాతిపదికన, పెద్ద బలిజపల్లి పరిధిలోని 10 గ్రామాలను విడదీసి ప్రత్యేక గ్రామ పంచాయతీగా, అలాగే మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గంగా (ఎంపీటీసీ) ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.పరిపాలనా సౌలభ్యం కోసం మరియు ప్రజల అభ్యర్థన మేరకు ఈ విభజనను త్వరగా చేపట్టాలని వారు కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి

మరొక మహిళలకు తీవ్ర గాయాలు

ఒంటిమిట్ట జూన్.17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఒంటిమిట్ట కడప చెన్నై ప్రధాన రహదారిలోని బ్రిడ్జి వద్ద బుధవారం ఆటో ,లారీ ప్రమాదం జరిగింది. తెలిసిన వివరాల మేరకు ఒంటిమిట్ట గ్రామానికి చెందిన రఫీ తన ఆటోలో సిద్ధవటం మండలం మాధవరం లక్ష్మీ నగర్ కు చెందిన పల్లె .రేణుక(32) ప్రయాణికురాలితో ఒంటిమిట్ట నుంచి బయలుదేరి కడప వైపుకు వెళుతుండగా దురదృష్టవశాత్తు ఒంటిమిట్ట బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఆటో ప్రమాదం సంభవించింది. ఈ విషాద ఘటనలో రఫీ అనే ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రయాణికురాలైన పల్లె .రేణుకకు తీవ్ర గాయాలై అధికంగా రక్తస్రావం అయింది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి జరిగిన సంఘటన తెలుసుకుని 108 వాహనానికి సమాచారం అందించి గాయాలతో బాధపడుతున్న బాధితురాలని మెరుగైన చికిత్స నిమిత్తం కడప రిమ్స్ కు తరలించి ఆటో డ్రైవర్ మృతదేహాన్ని పంచనామా నిమిత్తం కడప రిమ్స్ కు తరలించి విచారిస్తున్నారు. కేసు నమోదు చేయడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

కలికిరి, జూన్ 17, ప్రభాతవార్త:

పోలీసుల వివరాల మేరకు బుధవారం ఉదయం 3.30 నుంచి 4 గంటల మధ్య సోమల మండలం, తమ్మినాయనపల్లి పంచాయతీ, పేగలవారిపల్లె గ్రామానికి చెందిన చంద్రకుమారుడు మల్లికార్జున(30), అదే గ్రామానికి చెందిన కవరకుంట్ల గౌతమ్(30) ఇద్దరూ స్నేహితులు. వీరు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. టమోటా పంట కోసి టమోటా కాయలను గౌతంకు చెందిన ట్రాక్టర్‌లో లోడు చేసి కలికిరి టమోటా మార్కె ట్‌కు తీసుకొచ్చారు. మార్కెట్ యార్డులో ట్రాక్టర్‌ను రివర్స్ చేస్తుండగా మల్లికార్జున ట్రాక్టర్ దిగి వెనక నుంచి సిగ్నల్ ఇస్తున్నాడు. అదే సమయంలో అతని వెనక నిలిపి ఉన్న లారీని గమనించక వెనక్కి పడిపోవడంతో రివర్స్‌లో వస్తున్న ట్రాక్టర్‌కు, లారీకి మధ్య ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడ ఉన్న స్థానికులు వెంటనే మల్లికార్జునను కలికిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అనంతరం మెరుగైన చికిత్స కోసం తిరుపతిలోని స్విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం 4 గంటల సమయంలో మల్లికార్జున మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అక్షర కాలేజీలో యోగాంధ్ర 2026

వేంపల్లి జూన్ 17 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2026 ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వేంపల్లిలో స్థానిక అక్షర జూనియర్ కాలేజీ బాలికలతో కలిసి యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా "యోగాంధ్ర 2026" కార్యక్రమం జూన్ 7 నుంచి జూన్ 21 వరకు జరుగుతుంది. ఈ సంధర్భంగా సుష్మ విద్యార్థులతో యోగ చేపించి, వారితో మాట్లాడుతూ ప్రత్తి ఒక్కరు రోజు జీవితంలో యోగ చేయడం వలన మానసిక ప్రశాంతత పెరుగుతుందని, మానసిక ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రధాని పదవి చేపట్టాక 2014 సెప్టెంబరులో ఐక్యరాజ్యసమితి సర్వ సభ్య సమావేశంలో యోగా దినోత్సవం ప్రతిపాదనను ఉంచి 177 దేశాలు మద్దతు తెలపడంతో, ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగ ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర కాలేజీ కరెస్పాండెంట్ భూమిరెడ్డి భారతి, విజ్ఞాన్ జూనియర్ కాలేజీ కరెస్పాండెంట్ కవిత, బిజెపి జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షులు దొంతు సుమన్, వృషభాచలేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు సునీల్, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రొద్దుటూరు డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 17, ప్రభాతవార్త

ఏఐటియుసి అనుబంధ ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రొద్దుటూరు డివిజన్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతం, ఉద్యోగుల హక్కుల సాధన కోసం నూతన కమిటీ కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. శివయ్య, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కె. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘం నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ అమలు, డీఏ బకాయిల విడుదల, ఖాళీ పోస్టుల భర్తీ, జేఎల్ఎంలకు ఏఎల్ఎంలుగా పదోన్నతులు, భద్రతా ప్రమాణాల అమలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు ఈ. లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శిగా కె. బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యత ద్వారానే హక్కులు సాధించుకోవచ్చున్నారు. సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వై. ఆదినారాయణరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి. ఆంజనేయ నాయక్, కోశాధికారిగా బి. పోలయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జి. వీరభాస్కర్, పి.ఆనంద్, డి. రాముడు, కిరణ్ కుమార్ రెడ్డి, బి. ప్రేమ్ కుమార్, సుబ్బ నరసింహులు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా మహమ్మద్ అలీ, నొస్సాం శ్రీనివాసులు, కిరణ్ కుమార్, చంద్రమోళి రెడ్డి, జి. భాస్కర్, కె. నాగేంద్ర ఎన్నిక య్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా వి. చైతన్య కుమార్, సంతోష్, బాబు భాషా, కె. సుధాకర్, వెంకట్ రెడ్డి, గంగాధర్, యు. సంజీవ రాయుడు, ఎస్. కిరణ్‌రాజు, ఎన్. శివమహేష్, సునీల్‌కుమార్ యాదవ్, వెంకట కొండారెడ్డి, స్వామి దాస్, కె. ధర్మేంద్ర ఎన్నికయ్యారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, విద్యుత్ రంగ అభివృద్ధి కోసం యూనియన్ మరింత బలోపేతంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. "ఉద్యోగుల ఐక్యతే బలం - హక్కుల సాధనే లక్ష్యం" అనే నినాదంతో సమావేశం ముగిసింది.

త్వరలో పోరుమామిళ్ల ఉప మార్కెట్ యార్డ్ పూర్తి

బద్వేలు అర్బన్, జూన్ 27 ప్రభాతవార్త:

బద్వేల్, పోరుమామిళ్ల ప్రాంతాల్లోని రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించే దిశగా ఒక కీలక అడుగు పడింది. బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, నాగేంద్రలు మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులను కలిసి, ప్రాంతీయ మార్కెట్ యార్డుల అభివృద్ధిపై చర్చించారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న పోరుమామిళ్ల ఉపమార్కెట్‌యార్డ్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి, స్థానిక రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని జేడీని కోరారు. పోరుమామిళ్లలో కొత్తగా రైతు బజార్ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న బద్వేల్ రైతు బజార్ నిర్వహణను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. బద్వేల్ మార్కెట్ యార్డ్‌లో నూతనంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం ద్వారా కమిటీ ఆదాయాన్ని పెంచవచ్చని, అదే సమయంలో రైతులు, వ్యాపారులకు మెరుగైన వసతులు కల్పించవచ్చని ప్రస్తావించారు. రైతుల ప్రయోజనాలే పరమావధిగా బద్వేల్, పోరుమామిళ్ల పరిధిలో ఈ అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ఈ సమావేశంలో అధికారులు, కమిటీ ప్రతినిధులు ఒక నిర్ణయానికి వచ్చారు.

ఓటర్ల సవరణ పక్రియను సద్వినియోగం చేసుకోవాలి

వేంపల్లె జూన్ 17 ప్రభాతవార్త

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పక్రియను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉప సర్పంచ్ మునీర్ కోరారు. బుధవారం బిఎల్ఓలతో కలిసి ఆయా వార్డుల్లో ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పక్రియ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి బిఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఓటరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగి ఉన్న ఓటర్ల పేర్లు చేజారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బిఎల్ఓ లకు సూచించారు. ఓటర్లకు అవగాహన కల్పిస్తూ పలు సందేహాలను నివృత్తి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే ఎస్ఐఆర్ పక్రియను పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే అధికారులు, బూత్ కమిటీ సభ్యులు సమన్వయం చేసుకుంటూ మ్యాపింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ, రాజేశ్వరి, బూత్ కమిటీ సభ్యులు మదార్, మోలా, తదితరులు పాల్గొన్నారు.

సాంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 17, ప్రభాతవార్త :

సమాజంలో ఎవరూ లేని వ్యక్తులకు కూడా గౌరవప్రదమైన అంత్యక్రియలు జరగడమే మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ లక్ష్యమని 'మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్' చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందగా, బంధువులు ఎవరూ ముందుకు రాని పరిస్థితిలో ఆసుపత్రి సిబ్బంది సమాచారం మేరకు ఫౌండేషన్ సభ్యులు స్పందించారు. బుధవారం హిందూ సంప్రదాయం ప్రకారం హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, అశోక్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతూ అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తోందని సభ్యులు తెలిపారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

బద్వేలు అర్బన్, జూన్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ డిమాండ్ చేశారు. బుధవారం బద్వేల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. 12వ పీఆర్సీ గడువు ముగిసి మూడేళ్లు కావస్తున్నప్పటికీ ఇప్పటివరకు పీఆర్సీ కమిషన్‌ను కూడా నియమించకపోవడం నిరాశ కలిగిస్తోందన్నారు. పీఆర్సీ అమలు ఆలస్యం కావడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేసి, పీఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలను కూడా విడుదల చేయాలని కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీపై ఎలాంటి పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది ఎదుర్కొంటున్న ఉద్యోగ భద్రత, వేతనాల సమస్యలను కూడా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె. సుధాకర్, బద్వేల్ మండల అధ్యక్షుడు ఎస్. దేవానందం, ప్రధాన కార్యదర్శి సి. కంచిరెడ్డి, సహాధ్యక్షుడు వై. రామయ్య, కార్యదర్శి సి.హెచ్. సాగర్, గోపవరం మండల ప్రధాన కార్యదర్శి ఎం. రామచంద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఎన్. కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యనారాయణరెడ్డిని కలిసిన పాల పుల్లయ్య

పోరుమామిళ్ల రూరల్, జూన్ 17 ప్రభాతవార్త:

చింతలపల్లి గ్రామానికి చెందిన పాల పుల్లయ్య డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డిని బుధవారం కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పాల పుల్లయ్య చింతలపల్లి గ్రామానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యనమల సుధాకర్,కలసపాడు మండల నాయకులు కొత్తకోట సొసైటీ చైర్మన్ కల్లూరు దుగ్గిరెడ్డి, పాముూరు బాలిరెడ్డి,చెరుకూరి రవి కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

మల్లికార్జునరెడ్డిని పరామర్శించిన విశ్వనాథరెడ్డి

పోరుమామిళ్ల రూరల్, జూన్ 17 ప్రభాతవార్త:

బద్వేల్ నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జున్ రెడ్డి ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న బద్వేల్ నియోజకవర్గ వైసిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా దుగ్గాయపల్లి మల్లికార్జున రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో బద్వేల్ నియోజకవర్గ వైసిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పూర్తి చేయాలి

తంబళ్లపల్లె జూన్ 17 ప్రభాతవార్త ః

మండలంలో జలధారజల హారతి కార్యక్రమంలో ఇంకా 30 ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలని ఏపీవో అంజనప్ప సూచించారు. బుధవారం ఎంపీడీవో ఉషారాణి ఆదేశాల మేరకు క్షేత్ర సహాయకుల సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఏపీవో మండలంలో జలధార,జలహారతి కా ర్యక్రమానికి 78 పనులు మంజూరు కాగా అందులో 48 పనులు పూర్తయ్యా యని మిగతా 30 పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని క్షేత్ర స హాయకులు గ్రామాలలోని కూలీలకు ఉపాధి పనులపై అవగాహన కల్పించి ప నులు త్వరగా పూర్తి కావాలని తద్వారా ఈ వర్షాకాలం ప్రతి చెరువుకు నీటి సంరక్షణ చేపట్టాలన్నారు. అదేవిధంగా రైతులకు కొబ్బరి మొక్కలు తోబాటు పండ్ల మొక్కల పెంపకంపై అవగాహన పెంచి మండలంలో 200 ఎకరాలు మొక్కలు నాటడానికి కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఈసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్లు బాలగంగాధర్, సుజాత, భూదేవి, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

స్టాప్ డయేరియాపై అవగాహన

రామసముద్రం జూన్ 17 ప్రభాతవార్త

చెంబకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్తూరు గ్రామంలో బుధవారం డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో స్టాప్ డయేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు డయేరియా రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఒక లీటర్ నీటికి ఒక ప్యాకెట్ వేసుకొని తాగాలన్నారు. అలాగే దోమ కాటు నుంచి రక్షణ పొందేందుకు దోమ తెరలు వాడాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సిబ్బంది రమణ, కుల్తీజ, సిహెచ్ ఓ రెడ్డిలక్ష్మి, ఏఎన్ఎం కవిత, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- సహకార సంఘం ఛైర్మన్ చంద్రకుమార్‌రెడ్డి

కలికిరి, జూన్ 17, ప్రభాతవార్త:

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సహకార సంఘం ఛైర్మన్ చంద్రకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఖరీఫ్ 2026వ సంవత్సరానికి సంబంధించిన వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమాన్ని కలికిరి-4 సచివాలయ ప్రాంగణం నందు పీఏసీఎస్ ఛైర్మన్ ఎన్.చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాలతి, రాష్ట్ర జంగం కార్పొరేషన్ అధ్యక్షులు వి.చంద్రశేఖర్, మండల టీడీపీ అధ్యక్షుడు ఎస్.షాబుద్దీన్, టీడీపీ మండల మహిళా కన్వీనర్ అంజమ్మ, ఏసురాజు, దినకర్, వ్యవసాయ మండల వ్యవసాయశాఖాధికారి హేమలత, ఏఈఓ రమేష్, ఆర్ఎస్‌కే ఇన్‌ఛార్జి మంజూష, రైతులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగితేనే ఉజ్వల భవిష్యత్తు

వేంపల్లి, జూన్ 17 ప్రభాతవార్త

జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలంటే ప్రతి విద్యార్థి చిన్న వయసులోనే గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం పట్టుదలతో కృషి చేయాలని వేంపల్లి ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉంటుందని, లక్ష్యసాధనకు విద్యే బలమైన ఆయుధమన్నారు. బుధవారం స్థానిక ఉర్దూ జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత టెక్స్ట్‌బుక్స్, నోట్‌బుక్స్ మరియు ఇతర విద్యా సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి సారించాలని, క్రమశిక్షణ, సమయపాలన, కఠోర శ్రమతో ముందుకు సాగితే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని చెప్పారు. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని పేర్కొంటూ విద్య ద్వారా సమాజంలో మంచి మార్పుకు కారణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్ నాయక్, షరీఫ్, ఫైరోజ్ ఖాన్, బాషా, ఖలీలుల్లాహ్, బాబా ఫక్రుద్దీన్, షఫీఉల్లాహ్, ఇర్ఫాన్, నూర్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

దువ్వూరు, జూన్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గొల్లపల్లె ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం ఆత్మబంధు సేవాసమితి ఆధ్వర్యంలో వెల్లాల సీతారామయ్య జ్ఞాపకార్థం 31 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రిని ఎంఈఓ రమణయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేయడం సంతోషదాయకం అన్నారు. వారు అందజేసిన సామాగ్రిలో నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, అన్నీ ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులు రవికుమార్, రామకృష్ణరాజు, చైర్మన్ చంద్రావతిలు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ కేంద్రాల పరిశీలన

రాజుపాలెం, జూన్ 17, ప్రభాతవార్త.

మండల పరిధిలోని పలు గ్రామాల్లో గల ఆర్.ఎం.పి ప్రథమ చికిత్స కేంద్రాలను బుధవారం వైద్యాధికారి కిరణ్ మై ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశీలించారు. ఆర్ఎంపీలు నిర్వహిస్తున్న విధివిధానాలను తెలుసుకోవడంతో పాటు ఆర్ఎంపీ కేంద్రాలలో రోగులకు ప్రథమ చికిత్స అందించటం తప్ప వారి హద్దులను అతిక్రమించి ఎటువంటి వైద్యము అందించరాదని, వైద్య సేవల కోసం రోగులను డాక్టర్ల వద్దకు పంపించాలని సూచించారు. ఆర్ఎంపీలు వారికి కేటాయించిన హద్దులలో మాత్రమే రోగులకు ప్రథమ చికిత్స అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ,సరస్వతి, సరళ, లక్ష్మి, మరియమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



సిద్ధవటం జూన్ 17 ప్రభాతవార్త

మండలంలోని మాధవరం పి.హెచ్ సి వైద్యాధికారి శ్రీవిద్య ఆధ్వర్యంలో హ్యాపీ కిడ్స్ స్కూల్ నందు బుధవారం మలేరియా మాసోత్సవాల సందర్భంగా డయేరియాపై అవగాహన నిర్వహించారు. స్కూల్ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ దోమకాటు పెను ప్రమాదమని రాత్రి వేళలో ప్రతి ఒక్కరూ దోమతెర వాడాలని చిన్నపిల్లలు గర్భవతులు బాలింతలు వృద్ధులు పరిశీల ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకుంటే ఆరోగ్యవంతులుగా ఉంటారని ప్రతి శుక్రవారం డ్రైడే, ఫ్రైడే పాటించాలని డయేరియా ఒక సంవత్సరం పిల్లల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు రెండు జింకు టాబ్లెట్లు ఇస్తారని ఈ కార్యక్రమం జూన్ నెల ఆఖరి వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు, పీహెచ్ఎన్ కళావతి, సూపర్వైజర్, రమణయ్య, జ్యోతికల, ఆరోగ్య కార్యకర్తలు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

భూసార పరిరక్షణకు జీవన ఎరువులే మేలు

నందలూరు, జూన్ 17 ప్రభాతవార్త :

రసాయన ఎరువుల విచక్షణారహిత వినియోగం వల్ల నేల సారవంతత దెబ్బతిని వ్యవసాయ ఉత్పాదకత తగ్గిపోతున్న నేపథ్యంలో, భూసార పరిరక్షణకు జీవన ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వ్యవసాయ నిపుణులు పేర్కొన్నారు. ఈ మేరకు కృషి విజ్ఞాన కేంద్రం, ఊటుకూరు ఆధ్వర్యంలో నందలూరు మండలంలోని పొత్తపి గ్రామంలో "కేత్ బచావో అభియాన్" కార్యక్రమం నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు.డీబీటీ బయోటెక్ కిసాన్ హబ్ ద్వారా రైతులకు జీవన ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీడీఏ రమేష్ మాట్లాడుతూ అధికంగా రసాయన ఎరువులు వినియోగించడం వల్ల భూకాలుష్యం పెరగడమే కాకుండా నేలలోని పోషక సమతుల్యత దెబ్బతింటుందని తెలిపారు. దీనివల్ల పంటల దిగుబడులు తగ్గడంతో పాటు సాగు వ్యయం కూడా పెరుగుతుందని చెప్పారు. కాంప్లెక్స్ ఎరువులను చివరి దుక్కిలో, యూరియాను సిఫారసు చేసిన దశల్లో మాత్రమే వినియోగించాలని సూచించారు.మండల వ్యవసాయ అధికారి మల్లికార్జున్ రైతులకు ఎరువుల లభ్యత, ప్రభుత్వ పథకాలు, ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా అందుబాటులో ఉన్న సేవలపై వివరించారు. ఏరువాక కేంద్ర సమన్వయకర్త డాక్టర్ కృష్ణప్రియ మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే జీవన ఎరువులు, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు ఉద్యాన శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. మానస జీవన ఎరువుల అవసరం, ప్రయోజనాలపై అవగాహన కల్పించగా, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి సుచిత్ర భూసార పరీక్షల ప్రాముఖ్యత, మట్టి నమూనాల సేకరణ విధానాలను వివరించారు. కార్యక్రమంలో బీటీఎంఆత్మ సుబ్రమణ్యం, గ్రామ వ్యవసాయ సహాయకుడు భరత్‌తో పాటు 40 మందికి పైగా రైతులు పాల్గొన్నారు. రైతులు సమతుల్య ఎరువుల వినియోగంతో పాటు భూసార పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని నిపుణులు పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో జింక మృతి

దువ్వూరు, జూన్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చింతకుంట సమీపంలోని బయన పల్లె వద్ద బుధవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో జింక మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి.. సమీప పొలాల నుండి జాతీయ రహదారి దాటుతుండగా జింకను గుర్తుతెలియని వాహనం ఢీకొంది. దీంతో జింక అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయాన్ని స్థానికులు అటవీ శాఖ అధికారి చలపతి నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. అటవీ సిబ్బంది వచ్చి ఆ జింకను పోస్టుమార్టం నిమిత్తం దువ్వూరు పశు వైద్యశాలకు తరలించారు. అక్కడ పశు వైద్యాధికారి డా. ఫణింద్రా రెడ్డి ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు అటవీ శాఖ అధికారులు కేసు నమోదు చేసుకున్నారు.

ఓటు హక్కును పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

వేంపల్లె జూన్ 17 ప్రభాతవార్త

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ అత్యంత కీలకమని, ఓటు హక్కును పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వేంపల్లె మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. బుధవారం ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పక్రియ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి బిఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఓటరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, అక్రమంగా ఓటర్లను చేర్చే ప్రయత్నాలు జరిగితే వెంటనే గుర్తించి అభ్యంతరాలు నమోదు చేయాలని కోరారు. ఎస్ఐఆర్ పక్రియ పూర్తి అయ్యే వరకు బూత్ కమిటీ సభ్యులు ఓటర్లకు అందుబాటులో ఉండాలని సూచనలు చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని సమస్యలు ఉంటే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అర్హత కలిగిన ఉన్న ఓటర్ల పేర్లు చేజారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓలు రెడ్డిరాణి, గంగిరెడ్డి, బూత్ కమిటీ సభ్యులు మహమ్మద్, జబిబుల్లా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మహా కుంభాభిషేకం నిర్వహణ

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 17 ప్రభాత వార్త :

పట్టణంలోని అగస్త్యేశ్వర ఆలయంలో సోమవారం నుండి ప్రారంభమైన శ్రీ రాజరాజేశ్వరీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారు, శ్రీ అభయ వరద శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల మహా కుంభాభిషేక మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఉదయం గవ్యాంతర పూజలు, పంచవింశతి కలశ స్నపనలు, శ్రీ చక్రార్చన, గణపతి మూలమంత్ర జప తర్పణ హవనాలు, రుద్రహోమం, నీరాజనం, ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు భక్తిభావంతో జరిగాయి. సాయంత్రం యాగశాలార్చనలు, మూలమంత్ర జప తర్పణ హవనాలు, నవగ్రహ హవనాలు, రుద్ర హోమాలు నిర్వహించబడి అనంతరం నీరాజనం, ప్రసాద వితరణ కార్యక్రమాలు అత్యంత శాస్త్రీయంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఈ మహోత్సవాల్లో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వి. రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆలయ అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందారు.

నేలను కాపాడితేనే భవిష్యత్ తరాలకు ఆహార భద్రత

పులివెందుల, జూన్ 17 ప్రభాతవార్త :

నేల సంరక్షణ భవిష్యత్ తరాలకు అందించాల్సిన అమూల్యమైన సంపద అని ఆచార్య ఎన్.జి. రంగా ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల డీన్ డాక్టర్ మాధవ, వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ రామారావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన"ఖేత్ బచావో – దేశ్ బచావో" కార్యక్రమంలో భాగంగా బుధవారం పులివెందులలో ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల, వ్యవసాయ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ర్యాలీని డాక్టర్ మాధవ, డాక్టర్ రామారావు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని నేల పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయం, సహజ వనరుల సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. రైతు అభివృద్ధే – దేశ అభివృద్ధి","పొలాలను కాపాడుదాం – దేశాన్ని కాపాడుదాం", నేల సంరక్షణ – భవిష్యత్ తరాలకు వరం" వంటి నినాదాలతో విద్యార్థులు పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యంలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి నేల ఆరోగ్య పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. అధిక రసాయన ఎరువుల వినియోగం వల్ల నేల సారవంతత తగ్గుతోందని, సేంద్రియ ఎరువుల వినియోగం, పంటల మార్పిడి విధానం, మట్టి పరీక్షలు, బిందు సేద్యం వంటి పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. పూల అంగళ్ల కూడలిలో విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేసి నేల సంరక్షణపై ప్రజలకు సందేశం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవ మాట్లాడుతూ నేల వ్యవసాయానికి పునాది అని, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. డాక్టర్ రామారావు మాట్లాడుతూ సహజ వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భూమి ఆరోగ్యంగా ఉంటేనే భవిష్యత్ తరాలకు సురక్షితమైన ఆహారం అందుతుందని పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాస మితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ యువత పర్యావరణ పరిరక్షణలో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ అధ్యాప కులు రాజశేఖర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ రాజేష్, డాక్టర్ ప్రత్యూష, శ్రీనివాస్, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులచే ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఏంపిడిఓ కార్యాలయం తనకి

సుండుపల్లె, జూన్ 17,ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయాన్ని వై ఎస్ ఆర్ కడప జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎన్.రామచంద్రయ్య 17 వ తేది బుధవారం సందర్శించడం జరిగిందని ఏంపిడిఓ సుధాకర్ రెడ్డి తెలియజేసాడు. ఇందులో భాగంగా పలు అంశాలపై సమీక్షించడం జరిగింది. యోగా ఆంధ్రా రిజిస్ట్రేషన్స్, స్వచ్ఛ రథం మరియు ఎంపీడీవో ఆఫీస్ స్టాఫ్ యొక్క అటెండెన్స్ రిజిస్టర్ తనకి చేయడం జరిగిందని ఆయన తెలియజేసాడు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రహీంభాష, స్వర్ణగ్రామ ఆఫీసర్ శ్రీహరి రాజు పాల్గొనడం జరిగింది.

ప్రభుత్వ దృష్టికి సగిలేరు

ముంపు బాధిత రైతుల సమస్య

బద్వేలు అర్బన్,జూన్ 17, ప్రభాతవార్త

బద్వేల్ మండలంలోని పుట్టాయపల్లె, గొడుగునూరు, రాజుపాలెం గ్రామాలకు చెందిన సగిలేరు పికప్ ఆనకట్ట ముంపు బాధిత రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని బద్వేల్ టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు బీరం జయరామిరెడ్డి బుధవారం వెల్లడించారు. సగిలేరు పికప్ ఆనకట్ట నిర్మాణం కారణంగా 2012,13 సంవత్సరాల నుంచి ముంపుకు గురైన సుమారు వంద ఎకరాల భూములకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందలేదని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం తాను గత అనేక సంవత్సరాలుగా రైతులతో కలిసి పోరాటం చేస్తున్నట్లు జయరామిరెడ్డి పేర్కొన్నారు. ముంపు బాధిత రైతుల సమస్యలపై స్పందించిన డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, వాటిని జిల్లా కలెక్టర్, ఆర్డీవో మరియు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. టీడీపీ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సభలో కూడా రైతుల సమస్యలను ప్రస్తావించినట్లు చెప్పారు. సగిలేరు ఆనకట్ట కారణంగా నష్టపోయిన రైతులకు తక్షణమే తగిన నష్టపరిహారం చెల్లించాలని కోరిన ఆయన, సగిలేరు జలాలను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పుట్టాయపల్లె, కమలకూరు చెరువులకు తరలించే ప్రతిపాదనను అధికారులకు వివరించినట్లు తెలిపారు. ఈ పథకం అమలైతే వందలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముంపు బాధిత రైతుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రాధాన్యతగా తీసుకుని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంబంధిత అధికారులు రైతుల సమస్యలను సానుకూలంగా స్వీకరించి స్పందించినట్లు బీరం జయరామిరెడ్డి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా చేసుకుని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, రైతులు, పేదల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు.

నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి

మైదుకూరు, జూన్ 17, ప్రభాతవార్త:

బుధవారం రెండు సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణానికి కృషి, ప్రసాదం స్కీం ద్వారా బ్రహ్మంగారి మఠం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వంతో కృషి, ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో 11 కోట్ల సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు, 39 లక్షల మంది మహిళలకు ఉచిత బస్సు ద్వారా రూ.24 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం జరుగుతుంది, ప్రభుత్వ అధికారులు చాలా వరకు సహకరిస్తున్నారని అవినీతికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. రోడ్లు, డ్రైనేజీ తో పాటు అన్ని రకాల అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహులు, రాష్ట్ర కనీస వేతనాల కమిటీ డైరెక్టర్ దాసరి బాబు, సాగునీటిపారుదల సంస్థ డైరెక్టర్ అన్నవరం సుధాకర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు మాచునూరు.సుబ్బరాయుడు, ధనపాల. జగన్, జనసేన నాయకులు కృష్ణమూర్తి, డిప్యూటీ సీఈఓ మైథిలి, ట్రాన్స్ కో డిఈ లక్ష్మీపతి, ఆర్టీసీ డిఎం శ్రీలత, అల్లాడుపల్లె సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి ,మండల శాఖ అధ్యక్షులు, ఎంపీడీఓలు, తాసిల్దార్ రాజసింహ నరేంద్ర, మునిసిపల్ కమిషనర్ రంగస్వామి,అధికారులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పథంలో ముళ్లకంప తొలగింపు

ముద్దనూరు, జూన్ 17 (ప్రభాతవార్త):

ముద్దనూరు గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం నుంచి జగనన్న కాలనీ వరకు ఉన్న రహదారి పక్కన పెరిగిన ముళ్లకంపను తొలగించారు. ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి గ్రామాలను స్వచ్ఛంగా ఉంచాలని సూచించారు. గ్రామంలో పారిశుద్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి ప్రజలకు మెరుగైన వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు డివిజనల్ పంచాయతీ అధికారి నూర్జహాన్, ఎంపీడీఓ రాధాకృష్ణ వేణి, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్తుతో

ప్రతి ఇంటికి ఆదాయ వనరులు

తంబళ్లపల్లె జూన్ 17 ప్రభాతవార్త ః

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సూర్యఘర్ పథకంలో సోలార్ విద్యుత్ కనెక్షన్ తీసుకుంటే విద్యుత్ బిల్లులు లేకుండా ప్రతి ఇంటికి ఓ ఆదాయ వనరు సమకూరుతుందని (శ్రావణ్ సోలార్ ఎనర్జీ) ప్రతినిధి శ్రీనివాసులు సూచించారు. బుధవారం కురబలకోట ఐకెపి కార్యాలయంలో శ్రావణ్ సోలార్ ఎనర్జీ అధికారి బాల మురుగన్ ఆదేశాల మేరకు మహిళా సంఘ సభ్యులకు సోలార్ విద్యుత్ ఉపయోగాలపై కూలంకషంగా అవగాహన కల్పించారు. సోలార్ రూఫ్ టాప్ తో సబ్సిడీతో పాటు ప్రతినెల బిల్లులు చెల్లించే పని లేకుండా ప్రతి నెల సోలార్ విద్యుత్తుతో ఆదాయం లభిస్తుందన్నారు. దీంతోపాటు పర్యావరణ పరిరక్షణ, దీర్ఘకాలిక ఆదా, బ్యాంకు రుణ సౌకర్యం, ఇండ్ల తో పాటు మినీ పరిశ్రమలు, మిల్లులు, కళ్యాణ మండపాలు,వ్యవసాయ మోటార్లకు సైతం సోలార్ విద్యుత్ ఉపయోగకరమన్నారు. ఈ అవకాశాన్ని మహిళా సంఘ సభ్యులు, ప్రజలు, రైతులు, పారిశ్రామికవేత్తలు, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఐకెపి మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

టిడిపి సీనియర్ నాయకులు ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :

మదనపల్లెలో ఈనెల 20న జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను విజవయవంతం చేయాలని టిడిపి సీనియర్ నాయకులు ఆర్‌జె. వెంకటేష్ పిలుపునిచ్చారు. బుధవారం నిమ్మనపల్లె సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచార సమయంలో మదనపల్లె జిల్లా ఏర్పాటుకు హామీ ఇచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారన్నారు. గత వైసిపి ప్రభుత్వ హాయాంలో జిల్లాల పునర్ విభజనలో మదనపల్లెకు చోటు కల్పించకపోవడంతో టిడిపితో పాటు వామపక్ష పార్టీలు జిల్లా కోసం ఉద్యమించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలన్నీ నెరవేర్చడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రం ఇచ్చిన తరువాత తొలిసారిగా మదనపల్లెకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి పర్యటనకు ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గండికోట రమేష్, శ్రీనాథ్, భరత్, విద్యాసాగర్, రేవతిలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మృతుని కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

పీలేరు, జూన్ 17 ప్రభాతవార్త:

మండలంలోని దొడ్డిపల్లె పంచాయతీ రెడ్డివారిపల్లెకు చెందిన వైఎస్సార్సీపీ మాజీ మండల కన్వీనర్ నారే వెంకటరమణారెడ్డి తండ్రి నారే శ్రీనివాసులురెడ్డి బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పుంగనూరు శాసన సభ్యులు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పీలేరు మాజీ ఎమ్మెల్యేలు చింతల రామచంద్రారెడ్డి. జి.వి. శ్రీనాథరెడ్డి రెడ్డివారిపల్లెకు చేరుకుని శ్రీనివాసులురెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీలు ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి, నాయకులు భవనం వెంకటరమణారెడ్డి, చక్రధర్, కాలనీ చిన్న, వి.పి. రమేష్ రెడ్డి. ఆనంద్, ఉదయ్, షాకీర్, ఉబేదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

కలసపాడు, జూన్ 17 ప్రభాతవార్త:

మండలంలోని ముసలిడిపల్లి గ్రామంలో మూడు రోజుల నుంచి జరిగిన కార్యక్రమం బుధవారంతో ముగిసింది. మూడో రోజు ఘనంగా విగ్రహ ప్రతిష్ట ఊరేగింపు అన్నదాన కార్యక్రమం చేశారు. అంతేకాకుండా బండ లాగుడు పందెంలో గెలుపొందిన వృషభ రాశిలకు గ్రామ పెద్దలు బహుమతులు అందజేశారు.